సాక్షి
పల్నాడు
సోమవారం । 12 । ఆగస్టు । 2024



రేణుక ఎల్లమ్మకు బోనాలు

గురజాల : శ్రావణ మాసం ఆదివారం సందర్భంగా ఒడియ రాజుల కుల దేవత మహంకాళీ వంశీయులు రేణుక ఎల్లమ్మ తల్లికి బోనాలు సమర్పించారు.



నాగేంద్రస్వామికి పూజలు

మంగళగిరి: నవులూరు పుట్టతోటలో ఉన్న నాగేంద్రస్వామి పుట్ట వద్దకు శ్రావణమాసం సందర్భంగా ఆదివారం భక్తులు పోటెత్తారు. భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు.

'ప్రసన్నవదనం' ధ్యాయేత్



చందోలు(పిట్టలవాని పాలెం): చందోలులోని బగళాముఖ బండ్లమ్మ ఆలయంలో ఆదివారం అమ్మవారు ప్రసన్న వదనం అలంకారంలో దర్శనమిచ్చారు. బాపట్ల రూరల్ సీఐ హజరత్ బాబుతోపాటు భక్తులు అధిక సంఖ్యలో అమ్మవారిని దర్శించుకున్నారు.

న్యూస్‌రీల్

సర్వే పరీక్ష కేంద్రాన్ని పరిశీలించిన జేసీ



ఏఎన్‌యూ: ఆచార్య నాగార్జున యూనివర్సిటీ ఇంజినీరింగ్ కళాశాలలో జరిగిన రెవెన్యూ ఉద్యోగుల 12వ బ్యాచ్ సర్వే (థియరీ, ప్లాటింగ్) రాష్ట్రస్థాయి పరీక్షలను ఆదివారం గుంటూరు జిల్లా జాయింట్ కలెక్టర్ భార్గవ్ తేజ్ పరిశీలించారు. పరీక్ష నిర్వహణకు చేపట్టిన ఏర్పాట్లను అడిగి తెలుసుకున్నారు. ఆంధ్రప్రదేశ్ సర్వే ట్రెనింగ్ అకాడమీ (సామర్లకోట) ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలకు చెందిన రెవెన్యూ శాఖ జూనియర్ సహాయకులు, వీఆర్ఓ గ్రేడ్-1, సహాయ సెక్షన్ అధికారులకు గతంలో 42 రోజులపాటు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ శిక్షణ పూర్తి చేసుకున్న వారికి పరీక్ష నిర్వహించగా అన్ని జిల్లాల నుంచి 1093మందికిగాను 943 మంది రెవెన్యూ ఉద్యోగులు సర్వే ఎగ్జామ్‌కు హాజరయ్యారు. పరీక్షలలో 86 శాతం హాజరు నమోదయ్యింది. పరీక్ష కేంద్రంలో ఏర్పాట్లను ఆంధ్రప్రదేశ్ సర్వే ట్రెనింగ్ అకాడమీ జాయింట్ డైరెక్టర్/ ప్రిన్సిపాల్ సీహెచ్‌వీఎస్ఎన్ కుమార్ పర్యవేక్షణలో ఈ పరీక్ష నిర్వహించారు. పరీక్షలకు గుంటూరు జిల్లా మైనార్టీ ఆఫీసర్ షేక్ మహబూబ్ షరీఫ్, పరిశీలకులుగా వ్యవహరించారు. గుంటూరు జిల్లా సహాయ సంచాలకులు వై నాగశేఖర్, ట్రెనింగ్ అకాడమీ డైరెక్టర్ ఎంపీ రంగ ప్రసాద్, ఇన్‌స్పెక్టర్ ఎస్వీ నాగేశ్వరరావు పరీక్షల ఏర్పాట్లను పర్యవేక్షించారు.

బాపట్ల వాసికి స్విమ్మింగ్‌లో కాంస్య పతకం



బాపట్ల: బాపట్ల వాసి సీహెచ్ అవిజ్ఞకు జూనియర్ నేషనల్ స్విమ్మింగ్ పోటీల్లో కాంస్య పతకం లభించిందని రాష్ట్ర స్విమ్మింగ్ అసోసియేషన్ కార్యదర్శి ఎ.మోహన్‌వెంకటరామ్ తెలిపారు. ఒడిశాలోని భువనేశ్వర్‌లో ఈనెల 6నుంచి 11వ తేదీ వరకు జరిగిన పోటీల్లో 100మీటర్ల విభాగంలో కాంస్య పతకం సాధించారు. అవిజ్ఞ కాంస్య పతకం సాధించటంతో బాపట్ల జిల్లా స్విమ్మింగ్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు రాకేశ్‌వర్మ, నాగమురళి, ట్రెజరర్ పి.రామరాజు అభినందనలు తెలిపారు.

సాగునీటి సమాచారం



తాడేపల్లిరూరల్ (దుగ్గిరాల): కృష్ణా పశ్చిమ ప్రధాన కాలువకు సీతానగరం వద్ద ఆదివారం 5527 క్యూసెక్కులు విడుదల చేశారు. హై లెవల్ కాలువకు 292 క్యూసెక్కులు, బ్యాంక్ కెనాల్‌కు 1539 క్యూసెక్కులు, తూర్పు కెనాల్‌కు 693 క్యూసెక్కులు, పశ్చిమ కెనాల్‌కు 260 క్యూసెక్కులు, నిజాంపట్నం కాలువకు 400 క్యూసెక్కులు, కొమ్మమూరు కాలువకు 2040 క్యూసెక్కులు విడుదల చేశారు.

నేటి నుంచి సర్పంచులు, కార్యదర్శులకు శిక్షణ

గుంటూరు ఎడ్యుకేషన్: ఉమ్మడి గుంటూరు జిల్లా పరిధిలోని గ్రామ పంచాయతీల సర్పంచులు, కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్లు, క్లాప్‌మిత్రలకు ఈ నెల 12, 13, 14వ తేదీల్లో శిక్షణ ఇవ్వనున్నారు. గుంటూరులోని జెడ్పీ సమావేశ మందిరంలో కార్యక్రమం ఉంటుంది. ఈ మేరకు జెడ్పీ సీఈవో ఎన్‌ఎస్వీబీ వసంత రాయుడు ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. 2024-25కు పునరుద్ధరించబడిన రాష్ట్రీయ గ్రామ స్వరాజ్ అభియాన్ వార్షిక కార్యాచరణ ప్రణాళికను ఆమోదించిన నేపథ్యంలో ఈ శిక్షణకు రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ డైరెక్టర్ ఆదేశించారని పేర్కొన్నారు. గ్రామ స్వరాజ్యపు కల సాకారానికి పలు అంశాలపై గ్రామస్థాయి కేంద్రీకృత ఆచరణాత్మక శిక్షణ ఇస్తామని వెల్లడించారు. పారిశుద్ధ్యం, ఘన వ్యర్థాల నిర్వహణతో ఆదాయం పెంపు, పంచాయతీ విధులు, బాధ్యతలు, అభివృద్ధి ప్రణాళికలు, వంద రోజుల యాక్షన్ ప్లాన్, పీఆర్ వన్ యాప్, విద్యుత్ పొదుపు వంటి అంశాలపై శిక్షణ పొందిన రీసోర్స్ పర్సన్‌లు వారికి వివరించనున్నారని చెప్పారు. ఎంపీడీవోలు, ఈవో పీఆర్డీల పర్యవేక్షణలో కార్యక్రమం ఉంటుందని వివరించారు.

• జన హోరై నినదించే



ఆనంద పరవళ్లు: కృష్ణవేణి ఘాట్ వద్ద జలాశయంలో పర్యాటకులు



క'లయ'.. నిజమా: సాగర్ రేడియల్ క్రస్ట్‌గేట్ల వద్ద సినీనటి లయ సందడి



సాగర్‌లో ట్రాఫిక్ జామ్

లాహిరి..లాహిరి..లాంచీలో..: లాంచీలో నాగార్జున కొండకు ప్రయాణం

నాగార్జున సాగర్ జల, జన కళతో సందడిగా మారింది. రేడియల్ క్రస్ట్‌గేట్ల ద్వారా దిగువకు దుముకుతున్న నదీమతల్లిని తిలకించేందుకు వచ్చిన పర్యాటకులతో జనసంద్రంగా మారింది. వరుసగా రెండు రోజులు సెలవులు రావడంతోపాటు సుదూర ప్రాంతాల నుంచి ప్రత్యేక ఆర్టీసీ బస్సులూ నడపడంతో రెండు తెలుగు రాష్ట్రాల నుంచి పర్యాటకులు పోటెత్తారు. ఫలితంగా సాగర్‌డ్యాం దిగువన కృష్ణాతీరం కిటకిటలాడింది. జలాశయంలో పర్యాటకులు ఈదుతూ కేరింతలు కొట్టారు. రోడ్లన్నీ వాహనాలతో నిండిపోయాయి. ట్రాఫిక్ నియంత్రణకు పోలీసులు శ్రమించాల్సి వచ్చింది. హోటళ్లు, అతిథి గృహాలూ కిటకిటలాడాయి. హోటళ్లలో భోజన పదార్థాలు సరఫరా చేయలేక నిర్వాహకులు చేతులెత్తేశారు. షాపుల్లో వాటర్‌బాటిళ్లు దొరకని పరిస్థితి నెలకొంది. ఇదిలా ఉంటే ప్రముఖ సినీనటి లయ కాసేపు సాగర్ వద్ద సందడి చేశారు. ఆమెను చూసేందుకు పర్యాటకులు ఎగబడ్డారు.

- విజయపురిసౌత్

ముంచినా మంచోడే.. కొందరికి మనోడే

- నగరపాలక సంస్థలో అక్రమార్కుడికి అండదండలు
- రూ.లక్షల్లో మున్సిపాలిటీ ఆదాయానికి గండి
- డీపీఓగా పనిచేసిన ఓ కాంట్రాక్ట్ ఉద్యోగి చేతివాటం
- 2020–22లో పన్ను చెల్లింపు చెక్కుల గోల్‌మాల్
- మేయర్‌కు ఫిర్యాదు అందడంతో విధులకు అనధికారికంగా గైర్హాజరు
- తిరిగి చేరేందుకు ఇప్పుడు ప్రయత్నాలు ప్రారంభం

నెహ్రూనగర్: గుంటూరు నగరపాలక సంస్థలో ఎంత అవినీతికి పాల్పడినా ఓకే.. తిరిగి విధుల్లోకి తీసుకోవడానికి కార్పొరేషన్ కార్యాలయం తలుపులు ఎప్పుడూ తెరిచే ఉంటాయన్నట్లుగా వ్యవహారం సాగుతోంది. ఇందుకు 2020–22 కాలంలో క్యాష్ కౌంటర్‌లో ట్యాక్స్ చెల్లించేందుకు నగర ప్రజలు ఇచ్చిన చెక్కుల గోల్‌మాల్ వ్యవహారమే నిదర్శనంగా నిలుస్తోంది. రూ.లక్షల్లో అక్రమాలు జరిగినట్లు ఆరోపణలు వచ్చాయి. డేటా ప్రాసెసింగ్ ఆఫీసర్ (డీపీఓ)గా ఔట్ సోర్సింగ్ ఉద్యోగి పేరు ఇందులో కీలకంగా వినిపించింది. ఈ విషయం బయటకు రావడంతో ఎవరికీ చెప్పకుండా అతడు విధులకు గైర్హాజరయ్యాడు.

వ్యాపారి ఫిర్యాదుతో వెలుగులోకి..

గుంటూరు నగరానికి చెందిన ఓ వ్యాపారి తన వాణిజ్య సముదాయానికి సంబంధించిన పన్ను చెల్లించేందుకు నగరపాలక సంస్థ క్యాష్ కౌంటర్‌లో రూ.7 లక్షలు కట్టారు. ఆ నగదుకు సంబంధించిన క్యాష్ చలానాను ఆన్‌లైన్‌లో సదరు డీపీఓ క్యాన్సిల్ చేశాడు. వ్యాపారి ఆన్‌లైన్‌లో ట్యాక్స్ డిమాండ్ పరిశీలిస్తే డబ్బులు చెల్లించలేదని కనిపించింది. దీనిపై నగర మేయర్ కావటి మనోహర్ నాయుడుకు అప్పట్లో ఫిర్యాదు చేశారు. ఎన్నో కష్టాలకోర్చి అంతే మొత్తాన్ని మళ్లీ నగరపాలక సంస్థకు ఆ వ్యాపారి జమ చేయాల్సి వచ్చింది.



నగరపాలక సంస్థ కార్యాలయం

అడ్డదారిలో పని కానిచ్చేసి...

2020–22 మధ్య కాలంలో నీటి కొళాయిల కనెక్షన్, డ్రైనేజీ కనెక్షన్, సంబంధిత పన్నులు, టైటిల్ ట్రాన్స్‌ఫర్, డోర్ నంబర్ మార్పు వంటి అంశాల్లో అవకతవకలు జరిగినట్లు ఆరోపణలు వినిపించాయి. టైటిల్ ట్రాన్స్‌ఫర్‌కు రూ.లక్షకు రూ.500 చొప్పున కార్పొరేషన్‌కి కట్టాల్సి ఉంటుంది. నగరపాలక సంస్థ ద్వారా ఏ పనికైనా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి. సదరు దరఖాస్తు కింది నుంచి పై స్థాయి వరకు వెళ్లిన తరువాత అప్రూవ్ అవుతుంది. కానీ సదరు డీపీఓకు ముడుపులు చెల్లించుకుంటే ఎలాంటి ఇబ్బంది లేకుండానే పని జరిగిపోయింది. ఇలా అతడు సుమారు వెయ్యికిపైగా పనులు దరఖాస్తులు లేకుండానే అడ్డదారిలో ప్రాసెస్ చేసినట్లు సమాచారం.

మళ్లీ చేరడానికి ప్రయత్నాలు

ఈ విషయంపై అప్పటి నగర కమిషనర్ కీర్తి చేకూరి తన ఛాంబర్‌కు పిలిపించి అతడిని మందలించారు. అప్పటి నుంచి విధులకు అనధికారికంగా గైర్హాజరయ్యాడు. ఇటీవల కీర్తి చేకూరి బదిలీ కావడంతో గుంటూరుకు నాన్ ఐఏఎస్ అధికారి కమిషనర్‌గా వచ్చారు. దీంతో తిరిగి విధుల్లో చేరేందుకు శతవిధాలుగా ప్రయత్నాలు మొదలుపెట్టాడు. చేరేందుకు ఫైల్ కూడా ప్రాసెస్‌లో ఉన్నట్లు సమాచారం. నగరపాలక సంస్థలోని కొందరు కీలక అధికారులు సైతం డీపీఓకి మద్దతిస్తున్నట్లు ఆరోపణలున్నాయి. ఉన్నతాధికారులు ఎలా స్పందిస్తారో వేచిచూడాలి.

23న దుర్గగుడిలో సామూహిక వరలక్ష్మీ వ్రతాలు

ఇంద్రకీలాద్రి(విజయవాడపశ్చిమ): శ్రీదుర్గామల్లేశ్వరస్వామి వార్ల దేవస్థానంలో ఈ నెల 23వ తేదీ సామూహిక వరలక్ష్మీ వ్రతాలను ఆచరించడానికి దేవస్థానం ఏర్పాట్లు చేస్తోంది. ఆ రోజు ఉదయం 7 గంటలకు ఆర్జిత సేవగా సామూహిక వరలక్ష్మీ వ్రతం , అనంతరం ఉదయం 10 గంటల నుంచి ఉచిత సామూహిక వరలక్ష్మీ వ్రతాలను నిర్వహించాలని దేవస్థాన వైదిక కమిటీ నిర్ణయించింది. మహా మండపం ఆరో అంతస్తులో నిర్వహించే ఆర్జిత సేవలో పాల్గొనే వారు రూ.1500 టికెటు కొనుగోలు చేయాల్సి ఉంటుందన్నారు. వరలక్ష్మీ వ్రతం అనంతరం భక్తులకు రూ. 300 టికెట్ క్యూలైన్‌లో అమ్మవారి దర్శనం కల్పిస్తారని తెలిపారు. ఇక ఉదయం 10 గంటలకు ప్రారంభమయ్యే ఉచిత సామూహిక వరలక్ష్మీ వ్రతానికి 500 మందిని మాత్రమే అనుమతిస్తామని, వ్రతాన్ని ఆచరించే భక్తులు ఆధార్ కార్డు చూపి దరఖాస్తు పొందాల్సి ఉంటుందన్నారు. ఒక్కొక్కరికి ఒక దరఖాస్తు మాత్రమే ఇస్తారని దేవస్థాన అధికారులు పేర్కొంటున్నారు. దరఖాస్తులను 17వ తేదీ ఉదయం 10 గంటల నుంచి భక్తులకు అందజేస్తారని తెలిపారు.


'పొలమారుతోంది'

- అటు వరద.. ఇటు వ్యథ
- నారుమళ్లకు నీటి ఎద్దడి
- ట్యాంకర్లతో తడులు అందిస్తున్న రైతులు
- 8,800 ఎకరాల ఆయకట్టుకు అందని నీరు
- 8 గ్రామాల్లో అన్నదాతల కష్టాలు

రెంటచింతల: చెంతనే ఉన్న సాగర్‌కు ఓ వైపు వరద పోటెత్తుతున్నా.. మండల పరిధిలోని మల్లవరం మేజర్ కాల్వ ఆయకట్టులోని రైతులు నీటి కోసం అర్రులు చాస్తున్నారు. నాలుగు రోజులుగా కాలువకు నీరు నిలుపుదల చేయడంతో రైతులు అల్లాడిపోతున్నారు. మాచర్ల రూరల్, కంభంపాడు, గన్నవరం, అమ్మజమ్మలమడక, తుమ్మకోట, పశర్లపాడు, జెట్టిపాలెం, మల్లవరం గ్రామాల్లో సుమారు 8,800 ఎకరాల ఆయకట్టు ఈ మేజర్ కాలువ కింద ఉంది. ఇందులో సుమారు 3,572 ఎకరాల్లో వరి సాగుచేస్తున్నారు. ఆయకట్టుకు నాలుగురోజులుగా నీరు రాకపోవడంతో వరి నారుమళ్లు ఎండిపోయి.. నెర్రలిస్తున్నాయి. వీటిని కాపాడుకునేందుకు ట్యాంకర్లతో రైతులు నీరు పెడుతున్నారు. ఈ ప్రాంతంలో సాగు చేస్తున్న పత్తి పంట కూడా నీటి ఎద్దడితో బెట్టకు వచ్చే పరిస్థితి నెలకొందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం మిర్చి మొక్కలను నాటుకోవడానికి ఇంటివద్ద నుంచి బండ్లపై డ్రమ్ములలో నీరు తెచ్చుకుంటున్నట్లు పలువురు కర్షకులు చెప్పారు.

నీటిని కొని..

తుమ్మకోట గ్రామంలో రైతులు ఎకరం నారుమడిని తడిపేందుకు ఐదు వేల లీటర్ల ట్యాంకర్ నీరు రూ.1,500 చొప్పున కొనుగోలు చేస్తున్నారు. నారుమళ్లను కాపాడుకోవడానికి రూ.3వేల నుంచి రూ.4,500 వరకు ఖర్చు పెట్టినట్లు జంగాల సైదారావు అనే రైతు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయమై ఇరిగేషన్ జేఈ బి.హిమబిందును వివరణ కోరగా ముందు తాగునీరు విడుదల చేశామని, అనంతరం 6వ కి.మీ. వద్ద మల్లవరం మేజర్‌కు గండిపడటంతో నాలుగు రోజుల కిందట సాగు నీటిని నిలుపుదల చేశామని పేర్కొన్నారు. మరమ్మతులు చేపట్టామని, అయినా ప్రస్తుతం మెయిన్ కెనాల్ (కంభంపాడు పెద్దకాలువ)కు మూడు అడుగుల నీరు మాత్రమే వస్తుందని, నీటిమట్టం ఐదు అడుగులకు చేరినప్పుడే మల్లవరం మేజర్‌కు సాగునీరు వచ్చే అవకాశం ఉందని వివరించారు.



నెర్రెలిచ్చి ఎండిపోతున్న వరి నారుమడి



ట్యాంకర్‌తో నారుమడికి నీరుపెడుతున్న తుమ్మకోట రైతు

పాలకుల ప్రాధాన్యమిదీ..!

- శాంతిభద్రతల పరిరక్షణకు చిత్తశుద్ధి శూన్యం
- ఒక సామాజికవర్గం వారికే ఎక్కువ పోస్టింగులు
- పంతం నెగ్గించుకున్న గుంటూరు అధికారులు
- ప్రభుత్వం తీరుపై పోలీసు శాఖలోనే విస్మయం



సాక్షి ప్రతినిధి, గుంటూరు: పోలీసు శాఖ అంటేనే ప్రజల కోసం పనిచేసే వాటిలో ఎంతో కీలకం. నేరాలను అడ్డుకోవడంతోపాటు శాంతిభద్రతల పరిరక్షణకు చిత్తశుద్ధితో పనిచేయాల్సిన శాఖ. అంతటి ప్రాధాన్యమున్న ఈ శాఖ విషయంలో పాలకుల తీరును చూసి అందరూ ముక్కున వేలేసుకుంటున్నారు. ఒక సామాజిక వర్గం అధికారుల ఒత్తిళ్లకు తలొగ్గి జిల్లాలో వారినే సీఐలుగా ఎక్కువ సంఖ్యలో నియమిస్తుండటమే దీనికి కారణం. దీనిని బట్టి గుంటూరులో పాల'కుల' అసలు పరిపాలన ఎలా ఉండబోతోందో చెప్పవచ్చనే అభిప్రాయాలు ప్రజల నుంచి వ్యక్తమవుతున్నాయి.

ఐజీ ఇచ్చిన పోస్టింగులు కాదని..

జిల్లాలో తమకే పెద్దపీట వేయాలని అధికార పార్టీకి చెందిన సామాజిక వర్గం సీఐలు పట్టుబట్టిన సంగతి తెలిసిందే. ఐజీ వేసిన పోస్టింగ్‌లను కూడా నిలుపుదల చేసి తమకు అనుకూలంగా మార్పులు చేయించుకున్నారు. దీనికి అధిష్ఠానంలోని జిల్లా మంత్రి పూర్తి అండదండలు అందించినట్లు సమాచారం. అయితే పోస్టింగ్‌లలో అదే సామాజిక వర్గానికి చెందిన ఒక సీఐ కీలక పాత్ర పోషిస్తున్నట్లు తెలుస్తోంది. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాలకు కనీస ప్రాతినిధ్యం లేకుండా పోస్టింగ్‌లు వేయడంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

ఐదు చోట్ల వారే...

గుంటూరు నగరంలోని తూర్పులో కొత్తపేట, లాలాపేట, పాత గుంటూరు స్టేషన్లు ఉన్నాయి. పశ్చిమంలో అరండల్‌పేట, పట్టాభిపురం, నగరంపాలెం కొనసాగుతున్నాయి. నగర పరిధిలోనే పొన్నూరు నియోజకవర్గంలోని పెదకాకాని, ప్రత్తిపాడు నియోజకవర్గంలోని నల్లపాడు స్టేషన్లు ఉన్నాయి. మొత్తం ఎనిమిది స్టేషన్లకుగాను ఐదుచోట్ల ఒక సామాజిక వర్గానికి చెందిన వారికే పోస్టింగ్‌లు ఇవ్వడం పట్ల మిగిలిన సామాజికవర్గాలకు చెందిన సీఐలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గుంటూరు కొత్తపేటకు వీరయ్యచౌదరి, లాలాపేటకు అడుసుమిల్లి శివ ప్రసాద్, అరండల్ పేటకు కొంకా శ్రీనివాసరావు, నల్లపాడుకు వంశీధర్, పెదకాకానికి నారాయణస్వామిని నియమించారు. తాడికొండ నియోజకవర్గం తుళ్లూరుకు గంగా వెంకటేశ్వరరావు, తెనాలి రూరల్‌కు బెల్లం శ్రీనివాసరావును నియమిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. వీరంతా ఒకే సామాజిక వర్గానికి చెందిన వారు కావడం విశేషం.

ఎమ్మెల్యేలకే సమాచారం లేదు!

పోస్టింగ్‌ల వ్యవహారంలో ఆయా నియోజకవర్గాలకు సంబంధించిన ఎమ్మెల్యేలకు కూడా కనీస సమాచారం లేకుండా నేరుగా మంత్రి లోకేష్ ఆదేశాలతోనే అంతా జరిగినట్లు వినికిడి. ఈ క్రమంలో ఎమ్మెల్యేలు కూడా అసంతృప్తిగా ఉన్నట్లు తెలుస్తోంది. కొంత మంది ఎమ్మెల్యేలు బాహాటంగా చెప్పలేకపోయినా తమకు ప్రాధాన్యత లేకుండా కేవలం టీడీపీకి సంబంధించిన సామాజిక వర్గానికి పెద్దపీట వేయడంపై ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొత్తపేట, లాలాపేట, అరండల్‌పేట, పెదకాకాని, నల్లపాడు స్టేషన్‌లకు సంబంధించి ఆయా ఎమ్మెల్యేలకు కనీస సమాచారం ఇవ్వలేదని తెలిసింది.

పోటీలో కూడా లేకుండా చేస్తూ..

నగరంపాలెం, ప్రత్తిపాడు, పొన్నూరు టౌన్, రూరల్, తెనాలిలోని మూడు స్టేషన్లకు ఇంకా బదిలీలు జరగాల్సి ఉంది. ఈ స్టేషన్లలో కూడా ఆ సామాజిక వర్గం వారే వచ్చేందుకు పెద్ద ఎత్తున ప్రయత్నాలు చేస్తున్నారు. మిగిలిన సామాజికవర్గాలకు చెందినవారు ఎవరైనా ప్రయత్నాలు చేస్తుంటే వారికి ఫోన్ చేసి 'ఫలానా స్టేషన్‌కు నేను ప్రయత్నం చేస్తున్నాను, మీరు తప్పుకోండంటూ చెప్పడం' గమనార్హం. ఇతర సామాజిక వర్గాలకు చెందిన సీఐలు పోస్టింగ్‌ల కోసం ప్రయత్నిస్తుంటే వారిపై గతంలో ఉన్న పలు ఆరోపణలను తెరపైకి తీసుకొచ్చి భయభ్రాంతులకు గురి చేస్తున్నట్లు పోలీసు శాఖలో చర్చ నడుస్తోంది. కేవలం టీడీపీ పెద్దలు వారి సామాజిక వర్గానికే పెద్దపీట వేస్తూ లా అండ్ ఆర్డర్‌ను పూర్తి స్థాయిలో వారి కంట్రోల్‌లోకి తీసుకునేలా పావులు కదుపుతున్నారనే విమర్శలు పెద్ద ఎత్తున వస్తున్నాయి.

ఆ సీఐదే కీలకపాత్ర

ఇటీవల జరిగిన బదిలీల్లో ఓ సీఐ కీలక పాత్ర పోషించారని తెలుస్తోంది. జిల్లాకు సంబంధించి ఏడు నియోజకవర్గాల్లో పోస్టింగ్ వ్యవహారంలో ఎమ్మెల్యేలకు ఎలాంటి సంబంధం లేకపోయినా జిల్లాకు చెందిన ఉన్నత ప్రజాప్రతినిధి ఆదేశాల మేరకు ఉన్నతాధికారులు పోస్టింగ్‌లు వేస్తున్నట్లు సమాచారం. అయితే టీడీపీ సామాజిక వర్గానికి సంబంధించి ఇటీవల కాలంలో రెండు రోజులు మాత్రమే ఒక స్టేషన్‌లో పోస్టింగ్ తెచ్చుకుని తిరిగి వీఆర్‌కు వచ్చిన ఒక సీఐ కీలకంగా వ్యవహరిస్తున్నట్లు తెలిసింది. ఆ ప్రజాప్రతినిధి కార్యాలయంతో సత్సంబంధాలు పెట్టుకుని పోస్టింగ్‌ల్లో కీలక పాత్ర పోషిస్తున్నట్లు సమాచారం. ఈ పోస్టింగ్ అంశాల్లో కూటమి నేతలు వ్యవహరిస్తున్న తీరు సర్వత్రా విమర్శలకు తావిస్తోంది. ఇతర వర్గాలకు కనీసం ప్రాధాన్యత లేకుండా చేయడంపై ఆయా వర్గాల అధికారులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

బంగారు తాపడం పనులకు రూ. లక్ష విరాళం

ఇంద్రకీలాద్రి(విజయవాడపశ్చిమ): ఇంద్రకీలాద్రిపై కొలువై ఉన్న దుర్గమ్మ ఆలయ బంగారు తాపడం పనులకు గుంటూరుకు చెందిన భక్తులు ఆదివారం రూ. లక్ష విరాళాన్ని అందజేశారు. గుంటూరు జిల్లా ఆచార్య నాగార్జున యూనివర్సిటీ ప్రాంతానికి చెందిన కరణం అనంతలక్ష్మి కుటుంబ సభ్యులు అమ్మవారిని దర్శించుకునేందుకు ఇంద్రకీలాద్రికి విచ్చేశారు. ఆలయ ప్రాంగణంలోని డోనర్ సెల్‌లో దేవస్థాన అధికారులను కలిసి బంగారు తాపడం పనులకు రూ. 1,00,011 విరాళాన్ని అందజేశారు. అనంతరం దాతలకు ఆలయ మర్యాదలతో అమ్మవారి దర్శనం కల్పించారు. ఆలయ ఏఈవో ఎన్. రమేష్‌బాబు దాతలకు అమ్మవారి చిత్రపటం, ప్రసాదాలు, శేషవస్త్రాలను అందజేశారు.



దాతలకు అమ్మవారి చిత్రపటాన్ని బహూకరిస్తున్న ఆలయ అధికారులు

వరద తగ్గుముఖం

కొల్లూరు : ఎగువ నుంచి ప్రకాశం బ్యారేజ్‌కు వస్తున్న వరద నీరు తగ్గుముఖం పట్టడంతో దిగువకు సముద్రంలోకి విడుదల చేసే నీటి పరిమాణాన్ని అధికారులు క్రమేపీ తగ్గించుకుంటూ వస్తున్నారు. ప్రకాశం బ్యారేజ్ నుంచి ఆదివారం ఉదయం 3.08 లక్షల క్యూసెక్కుల నీటిని అధికారులు దిగువకు విడుదల చేశారు. సాయంత్రానికి 2.71 లక్షల క్యూసెక్కులకు నీటి విడుదలను తగ్గించారు. దీంతో నదీ పరీవాహక గ్రామాలకు ప్రస్తుతానికి ముంపు ముప్పు తప్పినట్టే. సోమవారానికి నదిలో వరద ఉధృతి మరింత తగ్గే అవకాశం ఉంది. కొన్నిచోట్ల పల్లపు భూముల్లోకి నీరు చేరింది. అక్కడక్కడ మిరప, బంతి, అరటి, పశుగ్రాసం తోటలు ముంపు బారిన పడ్డాయి. దోనేపూడి కరకట్ట దిగువన చినరేవుపై ఉన్న లోలెవల్ వంతెనపై నీరు ప్రవహిస్తోంది. నీటిలోనే స్థానికులు రాకపోకలు సాగిస్తున్నారు. వీరిని అధికారులు నియంత్రిస్తున్నారు. పెసర్లంక అరవింద వారధి ఎగువన కృష్ణా నది నిండుగా పరవళ్లు తొక్కుతోంది. ఇదిలా ఉంటే కర్ణాటకలోని తుంగభద్ర డ్యామ్ గేట్ కొట్టుకుపోవడంతో అక్కడి నుంచి వచ్చే నీటితో మళ్లీ వరద ముప్పు పొంచి ఉందని బాపట్ల జిల్లా రైతాంగం ఆందోళన చెందుతోంది.



పెసర్లంక-పెదలంక అరవింద వారధి వద్ద ఉధృతంగా ప్రవహిస్తున్న కృష్ణానది

క్లుప్తంగా

పోటాపోటీగా రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలు



వినుకొండ(నూజెండ్ల): వినుకొండ వెల్లటూరు రోడ్డులో గల గుడ్‌షెపర్డ్ పాఠశాల ఆవరణలో జరుగుతున్న రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలు రెండో రోజుకు చేరుకున్నాయి. ఆదివారం నిర్వహించిన పోటీల్లో పురుషుల విభాగం నుంచి ఆరు జట్లు, మహిళా విభాగం నుంచి ఆరు జట్లు పోటీ పడగా, విజయనగరం, గుంటూరు, అనంతపురం, కర్నూలు జట్లు సెమీ ఫైనల్స్‌కు చేరుకున్నాయని ఉమ్మడి గుంటూరు జిల్లా సాఫ్ట్‌బాల్ ఆర్గనైజేషన్ సెక్రటరీ నరసింహారెడ్డి తెలిపారు. అదేవిధంగా పురుషుల విభాగంలో శ్రీకాకుళం, కృష్ణా, విజయనగరం జట్లు సెమీ ఫైనల్స్‌కు చేరాయన్నారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ ఇన్నారెడ్డి, పీడీలు చిరంజీవి, రాధాకృష్ణ, సురేష్, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

ఓగేరు వాగులో పడి వ్యక్తి మృతి

చిలకలూరిపేటటౌన్: వాగులో దిగిన వ్యక్తి ప్రమాదవశాత్తు మృతిచెందిన సంఘటన ఆలస్యంగా వెలుగుచూసింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. చిలకలూరిపేట మండలం రాజాపేటకు చెందిన దార్ల వెంకటేశ్వర్లు (36) కుటుంబం ఉపాధి నిమిత్తం గుంటూరు వెళ్లారు. ఇటీవల వెంకటేశ్వర్లు స్వగ్రామానికి వచ్చాడు. ఈ క్రమంలో అతని బాబాయికి చెందిన గేదెల్ని మేపేందుకు శనివారం సాయంత్రం పొలానికి తోలుకెళ్లాడు. ఓగేరు వాగులో గేదెలు దిగడంతో వాటిని బయటకు తెచ్చేందుకు వెంకటేశ్వర్లు వాగులోకి దిగాడు. లోతు, నీటి ఉధృతి ఎక్కువగా ఉండటంతో ప్రమాదవశాత్తు మునిగిపోయాడు. దూరంగా ఉండి గమనించి ఓ వ్యక్తి గ్రామస్తులకు సమాచారం ఇవ్వడంతో వాగులోకి దిగి కాపాడే ప్రయత్నం చేశారు. అప్పటికే వెంకటేశ్వర్లు మృతి చెందాడు. మృతదేహాన్ని రూరల్ పోలీసులు చిలకలూరిపేట ప్రభుత్వ ఆసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. మృతుడికి భార్య నాగలక్ష్మి, ఇద్దరు కుమారులు ఉన్నారు.

రెడ్ల సత్రంలో నూతన భవన సముదాయం

- రూ.80లక్షలతో 16గదుల నిర్మాణం
- ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి



కోటప్పకొండ రెడ్ల సత్రంలో నూతన భవన సముదాయాన్ని ప్రారంభిస్తున్న మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి

నరసరావుపేట రూరల్: కోటప్పకొండలోని శ్రీ యోగి వేమారెడ్డి చారిటబుల్ ట్రస్ట్, రెడ్ల సత్రంలో నూతన భవన సముదాయాన్ని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ఆదివారం ప్రారంభించారు. దాతల సహకారంతో దాదాపు రూ.80లక్షలతో నిర్మించిన 16గదులకు ఆయన ప్రారంభోత్సవం చేశారు. ముందుగా రెడ్ల సత్రం ప్రాగణంలోని దివంగత మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి మాట్లాడుతూ రెడ్ల సత్రం అభివృద్ధికి దాతలు అందిస్తున్న సహకారం మరువలేనిదని తెలిపారు. దాతల అందిస్తున్న విరాళాలను సద్వినియోగం చేస్తూ సత్రం కమిటీ పనిచేస్తుందన్నారు. రెడ్ల సత్రం ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలను విస్తృత పరచాలని సూచించారు. నూతనంగా ప్రారంభించిన గదులను కోటప్పకొండ త్రికోటేశ్వరుణ్ణి దర్శించుకునేందుకు వచ్చే భక్తులు వినియోగించుకోవచ్చని తెలిపారు. సత్రం కమిటీ అధ్యక్షుడు కామిరెడ్డి నర్సిరెడ్డి, కార్యదర్శి చేగిరెడ్డి ఈశ్వరరెడ్డి, కోశాధికారి మేడం రామచౌడారెడ్డి, విప్పల దానారెడ్డి, వేలూరి సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక..

రెడ్ల సత్రం జనరల్‌బాడీ సమావేశం నిర్వహించి, నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. కమిటీ గౌరవ అధ్యక్షుడిగా భవనం రాఘవరెడ్డి, అధ్యక్షుడిగా కంజుల వీరారెడ్డి, కార్యదర్శిగా పొలిమేర వెంకటరెడ్డి, కోశాధికారిగా మాగులూరి సుబ్బారెడ్డి తదితరులను కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు.

'పవర్ లిఫ్టింగ్' రాష్ట్ర జాయింట్ సెక్రటరీగా సురేష్



పసుపులేటి సురేష్‌ను సత్కరిస్తున్న పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ రాష్ట్ర, వివిధ జిల్లాల బాధ్యులు

సత్తెనపల్లి: పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ ఏపీ రాష్ట్ర జాయింట్ సెక్రటరీగా పల్నాడు జిల్లా సత్తెనపల్లికి చెందిన పవర్ లిఫ్టింగ్ అంతర్జాతీయ క్రీడాకారుడు పసుపులేటి సురేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. విశాఖపట్నంలో ఆదివారం జరిగిన పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ రాష్ట్రకార్యవర్గ సమావేశంలో ఈ ఎన్నిక జరిగింది. పసుపులేటి సురేష్ 2024 నుంచి 2029 వరకు ఈ పదవిలో కొనసాగనున్నారు. సురేష్ మాట్లాడుతూ పవర్ లిఫ్టింగ్ క్రీడలపై క్రీడాకారులు మక్కువ చూపేలా కృషి చేస్తానన్నారు. తనపై ఎంతో నమ్మకంతో రాష్ట్ర సహాయ కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం సురేష్‌ను ఏపీ రాష్ట్ర పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ ప్రెసిడెంట్ గంటా వెంకటేశ్వర్లు, రాష్ట్ర సెక్రటరీ సకల సూర్యనారాయణ, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ సకల కోటేశ్వరరావు, ఆర్.రాజు, షేక్ సంధాని, కె.భాస్కర్ తదితరులు పూలమాలలు, దుశ్శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ రాష్ట్ర, వివిధ జిల్లాల బాధ్యులు ఉన్నారు.

నేడు జేఎన్‌వీలో ప్రాంతీయస్థాయి హ్యాండ్‌బాల్ పోటీలు

చిలకలూరిపేటటౌన్: మండలంలోని మద్దిరాల పీఎం శ్రీ జవహర్ నవోదయ విద్యాలయంలో ప్రాంతీయ స్థాయి హ్యాండ్‌బాల్ పోటీలు నిర్వహిస్తున్నట్లు విద్యాలయ ప్రిన్సిపాల్ నల్లూరి నరసింహారావు తెలిపారు. జవహర్ నవోదయ విద్యాసమితి ఆధ్వర్యంలో జేఎన్‌వీ విద్యాలయాల విద్యార్థులకు మాత్రమే ఈ పోటీలు ఉంటాయన్నారు. సోమ, మంగళవారాల్లో ఉదయం 10.30 గంటలకు పోటీలు ప్రారంభం అవుతాయన్నారు. తొలిరోజు పోటీలను పల్నాడుజిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభిస్తారన్నారు. మరో అతిథిగా ధనలక్ష్మి గ్రూప్ డైరెక్టర్ పి.వీరనారాయణ హాజరవుతారన్నారు. రెండోరోజైన మంగళవారం సాయంత్రం ముగింపు సభా కార్యక్రమంలో చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు హాజరు కానున్నట్లు వెల్లడించారు.

ప్రకాశంపై అనంతపురం ఘనవిజయం

- 5 వికెట్లు సాధించిన హనీష్ వీరారెడ్డి
- నరసరావుపేటలో కొనసాగుతున్న అండర్-19 అంతర్ జిల్లాస్థాయి బాలుర క్రికెట్ పోటీలు



హనీష్ వీరారెడ్డి

నరసరావుపేట ఈస్ట్: ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏసీఏ ఎస్‌కేఆర్‌బీఆర్ క్రికెట్ గ్రౌండ్‌లో నిర్వహిస్తున్న అంతర్ జిల్లాల అండర్-19 బాలుర క్రికెట్ పోటీలలో ప్రకాశం జిల్లాపై అనంతపురం 41 పరుగుల తేడాతో విజయం సాధించింది. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న అనంతపురం తొలి ఇన్నింగ్స్‌లో 324 పరుగులు చేసింది. అనంతరం బ్యాటింగ్ దిగిన ప్రకాశం జట్టు 284 పరుగులకు ఆలౌట్ అయింది. రెండవ ఇన్నింగ్స్‌ను ప్రారంభించిన అనంతపురం శనివారం నాటి 4 వికెట్ల నష్టానికి 65 పరుగుల ఓవర్‌నైట్ స్కోర్‌తో ఆదివారం బ్యాటింగ్ ప్రారంభించి 172 పరుగులకు ఆలౌట్ అయింది. జట్టులోని కె.వెంకట్ లోకేష్ 56 పరుగులు సాధించాడు. ప్రకాశం బౌలర్లు ఆర్.గిరీష్, ఎస్.అఖిల్‌కు చెరో మూడు వికెట్లు లభించాయి. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన ప్రకాశం జట్టు 171 పరుగులకు ఆలౌట్ అయింది. జట్టులోని కె.ఆనంద్ 38, కె.అక్షయ్ 38 పరుగులు సాధించారు. తొలి ఇన్నింగ్స్‌లో 4వికెట్లతో రాణించిన అనంతపురం బౌలర్ హనీష్ వీరారెడ్డి రెండవ ఇన్నింగ్స్‌లోనూ 5 వికెట్లు సాధించి విజయంలో కీలకపాత్ర పోషించాడు. విజయం సాధించిన అనంతపురం జట్టుకు ఆరు పాయింట్లు లభించాయి. మ్యాచ్‌ను గ్రౌండ్ అడ్మినిస్ట్రేటర్ ఎన్.సీతాపతిరావు పర్యవేక్షించారు.

అమరావతి మేజర్‌పై తప్పిన పెను ప్రమాదం

- ఎరువుల లోడుతో వెళ్తున్న లారీ చక్రాలు ఊడిన వైనం
- వంతెనపై హఠాత్తుగా ఆగిన లారీ
- రెండు కిలోమీటర్ల మేర నిలిచిన ట్రాఫిక్



చక్రాలు ఊడిన లారీ నుంచి మరో లారీలోకి ఎరువుల బస్తాలను లోడ్ చేస్తున్న కార్మికులు

సత్తెనపల్లి: పల్నాడు జిల్లా సత్తెనపల్లిలోని అమరావతి మేజర్ కాలువ వంతెనపై ఆదివారం పెను ప్రమాదం తప్పింది. వివరాలు ఇలా ఉన్నాయి.. తాడేపల్లి గూడెం నుంచి క్రోసూరుకు సూపర్ ఎరువుల బస్తాల లోడుతో వెళుతున్న లారీ సత్తెనపల్లి అమరావతి మేజర్ కాలువ వంతెన పైకి చేరుకోగానే ఎదురుగా వస్తున్న వాహనాన్ని తప్పించే క్రమంలో వంతెనకు ఉన్న గ్రిల్స్ పట్టుకుపోవడంతో లోడుతో ఉన్న లారీ ఒక్కసారిగా నిలిచి పోయింది. హఠాత్తుగా లారీ ఆగడంతో లారీ చక్రాలు సైతం ఊడిపోయాయి. డ్రైవర్ కొంత చాకచక్యంగా వ్యవహరించి లారీని అదుపు చేయడంతో ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగలేదు. దీంతో వాహనదారులు ఊపిరి పీల్చుకున్నారు. జాతీయ రహదారిపై లోడ్ లారీ ఆగిపోవడంతో రెండు కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచి పోయి ట్రాఫిక్ స్తంభించింది. లోడు లారీలోని ఎరువుల బస్తాలను మరో లారీలోకి లోడ్ చేయించి ట్రాఫిక్ ను క్రమబద్ధీకరించేందుకు పట్టణ పోలీసులు కృషి చేశారు. సుమారు 2-3 గంటల పాటు ట్రాఫిక్ నిలిచిపోయి రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు కలిగాయి. ఈ క్రమంలో గుంటూరు వైపు వెళ్లే వాహనదారులు నరసరావుపేట మీదుగా గుంటూరు వెళ్లేందుకు వెనక్కి మలుపుకొని పయనమయ్యారు.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

అసెట్ రికవరీ బ్రాంచి (79170), విజయవాడ.
4వ అంతస్తు, ఆంధ్రాబ్యాంక్ బిల్డింగ్,
ఆర్ ఆర్ అప్పారావు వీధి, విజయవాడ, ఏపీ - 520001.
E-mail: arb.vijayawada@unionbankofindia.bank

ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటైజేషన్ మరియు రీ కన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం పూర్వపు ఆంధ్రాబ్యాంక్ / కార్పొరేషన్ బ్యాంక్ ఇప్పుడు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఇప్పుడు ఈ ఖాతాలు అసెట్ రికవరీ బ్రాంచి, విజయవాడ కు బదిలాయించబడినవి, అధీకృత అధికారిగా దిగువ సంతకందారు సదరు చట్టం సెక్షన్ రూలు 8(6) ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ సాధారణ ప్రజానీకమునకు ముఖ్యంగా ఋణగ్రహీతలకు నోటీసు ఇచ్చి తెలియజేయునదేమనగా బ్యాంకు వారు దిగువ పేర్కొన్న బకాయిలను, తదుపరి వడ్డీ, ఛార్జీలు మొ॥నవి తిరిగి రాబట్టుకొనుటకు వారికి హామీగా ఉంచి, స్వాధీనత చేసుకోబడిన స్థిరాస్తులను క్రింద సూచించిన విధముగా ఇ-వేలం ద్వారా బ్యాంకు వారిచే అమ్ముటకు నిర్ణయించడమైనది. దిగువ స్థిరాస్తి అమ్మకం "ఎక్కడ ఏది ఉన్నదో, అది, ఎలా ఉన్నదో అలా మరియు అక్కడ ఏది ఉంటే అది" ప్రాతిపదికన దిగువ పేర్కొనబడిన ఋణగ్రహీతలకు మరియు హామీదారుల నుండి రావలసిన బకాయి మొత్తము కాంట్రాక్చువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులతో రాబట్టుకొనేందుకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అసెట్ రికవరీ బ్రాంచి, విజయవాడ వారిచే ఇ-వేలం అమ్మకం ద్వారా ది. 29-08-2024న ఆస్తులను విక్రయించేందుకు నిర్ణయించడమైనది. వేలము సమర్పించుటకు ఆఖరుతేదీ, రిజర్వు ధర, ధరావత్తు మొత్తము ఈ క్రింది విధముగా ఉన్నవి.

1) ఋణగ్రహీతలు / కో ఆబ్లిగెంట్స్ / తనఖాదారులు / హామీదారులు : 1) మెస్సర్స్ శ్రీ మా ట్రేడర్స్, ప్రొ॥ షేక్ అబ్దుల్ జాఫర్, డోర్ నెం. 10-80, మెయిన్ రోడ్డు, ఫిరంగిపురం, గుంటూరు జిల్లా, పిన్ - 522529. 2) షేక్ అబ్దుల్ జాఫర్ (ప్రొప్రయిటర్ / హామీదారు) : డోర్ నెం. 5-24, మసీదు దగ్గర, ముస్లిం బజారు, ఫిరంగిపురం గ్రామం & మండలం, గుంటూరు జిల్లా, పిన్ - 522529. 3) అలే శ్రీనివాసరెడ్డి (హామీదారు) తండ్రి : రాఘవరెడ్డి, డోర్ నెం. 3-156, తూర్పు బజారు, ఫిరంగిపురం (గ్రా & మం), గుంటూరు జిల్లా-522529

బకాయి మొత్తం : ది. 31-12-2021 నాటికి రూ. 24,18,793.08/- (అక్షరాలా ఇరవై నాలుగు లక్షల పద్దెనిమిది వేల ఏడు వందల తొంభై మూడు రూపాయల ఎనిమిది పైసలు మాత్రమే) ఒప్పందం చేసుకున్న రేటు ప్రకారం తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులు.

ఆస్తి వివరములు : ప్రాపర్టీ – 1 : శ్రీ షేక్ అబ్దుల్ జాఫర్ గారి పేరిట నర్సరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, ఫిరంగిపురం సబ్ డిస్ట్రిక్ట్, ఫిరంగిపురం గ్రామం, సర్వే నెం. 44/ఎ, 1వ బ్లాక్, నవభారత్ రెసిడెన్సీ అపార్ట్‌మెంట్ దగ్గర, సమీప డోర్ నెం. 1-106 వద్ద 1597.2 చ॥గజాలు (డాక్యుమెంట్ ప్రకారం), వాస్తవంగా స్థలము 1547.38 చ॥గ॥ల విస్తీర్ణంలోని నివాస స్థలము (వి.ఓ.ఆర్. తేది: 19.05.2022) హద్దులు : తూర్పు : రోడ్డు (20 అ॥ వెడల్పు), దక్షిణం : రోడ్డు (20 అ॥ వెడల్పు), పడమర : కొలగాని సాంబశివరావు మరియు ఇతరుల భూమి. ఉత్తరం : వెలిశెట్టి సుబ్బారావు మరియు కుమారుల స్థలము. (గిఫ్ట్ డీడ్ నెం. 869/2006 మరియు రెక్టిఫికేషన్ డీడ్ నెం. 597/2012, 501/2015)

రిజర్వు ధర : రూ. 52,61,000/-	ధరావత్తు : రూ. 5,61,000/-	బిడ్ పెంపుదల మొత్తం : రూ. 52,610/-

2) ఋణగ్రహీతలు / కో ఆబ్లిగెంట్స్ / తనఖాదారులు / హామీదారులు : 1) మెస్సర్స్ వంశధార కాటన్ ఇండస్ట్రీస్, ప్రాతినిధ్యం వహిస్తున్న మేనేజింగ్ పార్టనర్ : శ్రీ సొంఠినేని వెంకటేశ్వరరావు, సర్వే నెం. 787, బిఎస్ఎన్ఎల్ మైక్రో వేవ్ సిస్టమ్ ఎదురుగా, పిడుగురాళ్ళ, కారంపూడి రోడ్డు, జానపాడు (గ్రా), పిడుగురాళ్ళ మం. గుంటూరు జిల్లా, ఏపి - 522413. 2) శ్రీ సొంఠినేని వెంకటేశ్వరరావు (మేనేజింగ్ పార్టనర్ & హామీదారు), తండ్రి : పేరయ్య, డి.నెం. 7-213/ఎ, పిడుగురాళ్ళ, గుంటూరు జిల్లా, ఏపి. 3) శ్రీ చింతలపూడి పూర్ణచంద్రరావు (పార్టనర్ & హామీదారు), తండ్రి : పేరయ్య, డి.నెం. 7-294, పిడుగురాళ్ళ, గుంటూరు జిల్లా, ఏపి. 4) శ్రీ సొంఠినేని నవీన్ చౌదరి (పార్టనర్ & హామీదారు), తండ్రి : వెంకటేశ్వరరావు, డి.నెం. 7-213/ఎ, పిడుగురాళ్ళ, గుంటూరు జిల్లా, ఏపి. 5) శ్రీమతి శొంఠినేని లక్ష్మి (పార్టనర్ & హామీదారు) భర్త : వెంకటేశ్వరరావు, డి.నెం. 7-213/ఎ, పిడుగురాళ్ళ, గుంటూరు జిల్లా, ఏపి. 6) శ్రీమతి గుదె రాజేశ్వరి (పార్టనర్ & హామీదారు), భర్త : సాంబశివరావు, డి.నెం. 7-294, పిడుగురాళ్ళ, గుంటూరు జిల్లా, ఏపి- 7) శ్రీ యార్లగడ్డ అనిల్ కుమార్ (పార్టనర్ & హామీదారు), తండ్రి : దశరథరామయ్య, డి.నెం. 7-294, పిడుగురాళ్ళ, గుంటూరు జిల్లా, ఏపి. 8) శ్రీమతి చింతలపూడి మంగమ్మ (పార్టనర్ & హామీదారు) భర్త : పూర్ణచంద్రరావు, డి.నెం. 7-294, పిడుగురాళ్ళ, గుంటూరు జిల్లా, ఏపి.

బకాయి మొత్తం : ది. 29-02-2020 నాటికి రూ. 12,51,45,112.74/- (అక్షరాలా పన్నెండు కోట్ల యాభై ఒక్క లక్షల నలభై ఐదు వేల నూట పన్నెండు రూపాయల డెబ్బై నాలుగు పైసలు మాత్రమే) మరియు ఒప్పందం చేసుకున్న రేటు ప్రకారం తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులు.

ఆస్తి వివరములు : ఆస్తి నెం. 1 : శ్రీ శొంఠినేని వెంకటేశ్వరరావు, తండ్రి : పేరయ్య మరియు శ్రీ చింతలపూడి పూర్ణచంద్రరావు, తండ్రి : పేరయ్య గార్ల పేరిట పిడుగురాళ్ళ, అశ్విని థియేటర్ దగ్గర, పిడుగురాళ్ళ రెవిన్యూ గ్రామం, సర్వే నెం. 520/బి1 వద్ద 1544.28 చ॥గ॥ల విస్తీర్ణంలోని ఖాళీ స్థలము. (సేల్ డీడ్ నెం. 542/2008) మొత్తం ఆస్తికి హద్దులు : ఐటమ్ నెం. 1 : 1344.72 చ॥గ॥ల స్థలమునకు హద్దులు : తూర్పు : క్రోసూరు వెంకట సుబ్బారావు గారి ఇంటి ఆస్తి - 117.6 అ॥, దక్షిణం : 103 అ॥ బజారు, పడమర : 2వ మరియు 3వ ఐటమ్ కి చెందిన ఆస్తులు, ఉత్తరం : 103 అ॥ బెల్లంకొండ డొంక. ఐటమ్ నెం. 2 : 190.22 చ॥గ॥ల స్థలమునకు హద్దులు : తూర్పు : ఐటమ్ నెం. 1కి చెందిన 107 అ॥ ఆస్తి, దక్షిణం : 16 అ॥ బజారు, పడమర : 107 అ॥ బజారు, ఉత్తరం : ఐటమ్ నెం. 3కి చెందిన 16 అ॥ ఆస్తి. ఐటమ్ నెం. 3 : 9.33 చ॥గ॥ల ఖాళీ స్థలమునకు హద్దులు : తూర్పు : ఐటమ్ నెం. 1కి చెందిన 10.6 అ॥ ఆస్తి, దక్షిణం : ఐటమ్ నెం. 2కి చెందిన 16 అ॥ ఆస్తి, పడమర : హద్దులు లేవు. ఉత్తరం : 18 అ॥ బెల్లంకొండ డొంక

రిజర్వు ధర : రూ. 3,31,44,000/-	ధరావత్తు : రూ. 33,14,400/-	బిడ్ పెంపుదల మొత్తం : రూ. 1,00,000/-

ఆస్తి నెం. 2 : శ్రీ శొంఠినేని వెంకటేశ్వరరావు, తండ్రి : పేరయ్య మరియు శ్రీ చింతలపూడి పూర్ణచంద్రరావు, తండ్రి : పేరయ్య గార్ల పేరిట పిడుగురాళ్ళ, గంగ మహల్ ఏరియా, పిడుగురాళ్ళ రెవిన్యూ గ్రామం, సర్వే నెం. 416/ఎ వద్ద 253.50 చ॥గ॥ల విస్తీర్ణంలోని ఖాళీ స్థలము. (సేల్ డీడ్ నెం. 3083/2012) మొత్తం ఆస్తికి హద్దులు : తూర్పు : మున్సిపల్ బజారు, దక్షిణం : బెల్లంకొండ రమేశమ్మ గారి ఇంటి ఆస్తి, పడమర : గంగ మహల్ ఆస్తి, ఉత్తరం : గవర్నమెంట్ బజారు.

రిజర్వు ధర : రూ. 71,11,000/-	ధరావత్తు : రూ. 7,11,100/-	బిడ్ పెంపుదల మొత్తం : రూ. 72,000/-

3) ఋణగ్రహీతలు / కో ఆబ్లిగెంట్స్ / తనఖాదారులు / హామీదారులు : 1) మెస్సర్స్ కస్తూరి కాటన్ జిన్నింగ్ & ప్రెస్సింగ్ మిల్స్ ప్రైవేట్ లిమిటెడ్, డోర్ నెం.5-678, జి.టి. రోడ్డు, ఎన్.హెచ్.-5, గణపవరం గ్రామం, నాదెండ్ల మండలం, గుంటూరు జిల్లా - 522619. 2) శ్రీ తుబాటి రామారావు, తండ్రి : శ్రీ తుబాటి చిన్నబ్బాయ్, మేనేజింగ్ డైరెక్టర్, డోర్ నెం. 5-678, జి.టి. రోడ్డు, ఎన్.హెచ్. -5, గణపవరం గ్రామం, నాదెండ్ల మండలం, గుంటూరు జిల్లా - 522619. 3) శ్రీ తుబాటి చిన్నబ్బాయ్, డైరెక్టర్, డోర్ నెం. 5-678, జి.టి. రోడ్డు, ఎన్.హెచ్. -5, గణపవరం గ్రామం, నాదెండ్ల మండలం, గుంటూరు జిల్లా - 522619. హామీదారులు : 1) శ్రీ తుబాటి రామారావు, తండ్రి : శ్రీ తుబాటి చిన్నబ్బాయ్, మేనేజింగ్ డైరెక్టర్, డోర్ నెం. 5-678, జి.టి. రోడ్డు, ఎన్.హెచ్.-5, గణపవరం గ్రామం, నాదెండ్ల మండలం, గుంటూరు జిల్లా - 522619. 2) శ్రీ తుబాటి చిన్నబ్బాయ్, డైరెక్టర్, డోర్ నెం. 5-678, జి.టి. రోడ్డు, ఎన్.హెచ్.-5, గణపవరం గ్రామం, నాదెండ్ల మండలం, గుంటూరు జిల్లా - 522619. 3) శ్రీమతి తుబాటి కస్తూరి, డోర్ నెం. 5-678, జి.టి. రోడ్డు, ఎన్.హెచ్.-5, గణపవరం గ్రామం, నాదెండ్ల మండలం, గుంటూరు జిల్లా - 522619. 4) శ్రీమతి కాట్రు నిర్మలలక్ష్మి, భర్త : కాట్రు శ్రీనివాసరావు, డోర్ నెం. 5-55, గణపవరం గ్రామం, నాదెండ్ల మండలం, గుంటూరు జిల్లా - 522619. 5) శ్రీ ముప్పాళ్ళ కృష్ణారావు, డోర్ నెం. 5-27-3, గణపవరం గ్రామం, నాదెండ్ల మండలం, గుంటూరు జిల్లా - 522619. 6) శ్రీమతి ముప్పాళ్ళ పద్మావతి ఉరఫ్ చిన్నమ్మాయి, భర్త : కృష్ణారావు, డి.నెం. 5-27-3, గణపవరం గ్రామం, నాదెండ్ల మండలం, గుంటూరు జిల్లా - 522619.

బకాయి మొత్తం : ది. 30-03-2021 నాటికి రూ. 16,76,57,218.69/- (అక్షరాలా పదహారు కోట్ల డెబ్బై ఆరు లక్షల యాభై ఏడు వేల రెండు వందల పద్దెనిమిది రూపాయల అరవై తొమ్మిది పైసలు మాత్రమే) మరియు ఒప్పందం చేసుకున్న రేటు ప్రకారం తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులు.

ఆస్తి వివరములు : ఆస్తి నెం. 1 : మెస్సర్స్ కస్తూరి కాటన్ జిన్నింగ్ & ప్రెస్సింగ్ మిల్స్ ప్రైవేట్ లిమిటెడ్ పేరిట గుంటూరు జిల్లా, నాదెండ్ల మండలం, గణపవరం గ్రామం, వీర అసోసియేట్స్ స్పిన్నింగ్ మిల్ ప్రక్కన, ఎన్.హెచ్.-5 రోడ్డుకి ఆనుకొని, గణపవరం గ్రామ సర్వే నెం. 131ఎ/ఎ, 131-ఎ/బి, 130/సి, 132/7 వద్ద ఎకరా 2.77 సెంట్లు (0.10 + 0.99 + 1.68) లేదా 13406.80 చ॥గ॥, అప్రూవ్డ్ ప్లాన్ ప్రకారం 12929.42 చ॥గ॥ మరియు వాల్యూయేషన్ ప్రకారం 12202.89 చ॥గ॥ (మిగిలిన స్థలము 726.53 చ॥గ॥లు ఆమోదించబడిన ప్రణాళిక ప్రకారం ఎన్.హెచ్-5 రోడ్డు విస్తరణకు మిగిలి ఉంది) విస్తీర్ణంలోని భూమి అందలి ఏసీసీ షీట్ రూఫ్ కాటన్ జిన్నింగ్ & ప్రెస్సింగ్ మిల్, గోడౌన్ మరియు ఆర్‌సిసి రూఫ్ ఆఫీస్ బిల్డింగ్స్, స్టాఫ్ క్వార్టర్స్ మొ॥. హద్దులు : డి.నెం. 131/ఎ/ఎ, 131/ఎ/బి, 130/సి వద్ద ఎకరా 0.990 సెంట్లు : తూర్పు : వల్లగుంట్ల సుబ్బయ్య గారికి చెందిన స్థలము, పడమర : గ్రాండ్ ట్రంక్ రోడ్డు, ఉత్తరం : కమ్మ వెంకటరావు, దక్షిణం : మెస్సర్స్ వంశీ కాటన్ ఇండస్ట్రీస్ కి చెందిన ఆస్తి. హద్దులు : డి.నెం. 131/ఎ/ఎ, 131/ఎ/బి, 130/సి వద్ద ఎకరా 1.68 సెంట్లు : తూర్పు : వల్లగుంట్ల సుబ్బయ్య గారికి చెందిన ఆస్తి మరియు డొంక, పడమర : గ్రాండ్ ట్రంక్ రోడ్డు, ఉత్తరం : కొత్త కోటేశ్వరరావు మరియు ఇతరులు, దక్షిణం : నాదెండ్ల వెంకటేశ్వరరావు కంపెనీకి చెందిన జాయింట్ గోడ ఆస్తి. హద్దులు : డి.నెం. 132/7 వద్ద ఎకరా 0.10 సెంట్లు : తూర్పు : తిమ్మాపురం డొంక, పడమర : మెస్సర్స్ వంశీ కాటన్ ఇండస్ట్రీస్ కి చెందిన ఆస్తి, ఉత్తరం : కుప్పం వీరయ్య కు విక్రయించిన ఆస్తి, దక్షిణం : హద్దులు లేవు.

రిజర్వు ధర : రూ. 4,74,41,000/-	ధరావత్తు : రూ. 47,44,100/-	బిడ్ పెంపుదల మొత్తం : రూ. 4,75,000/-

ఆస్తి నెం. 2 : గుంటూరు, నాదెండ్ల మండలం, గణపవరం గ్రామం, వీర అసోసియేట్స్ స్పిన్నింగ్ మిల్ ప్రక్కన, ఎన్.హెచ్. 5 రోడ్డుకి ఆనుకొని, గణపవరం గ్రామం, సర్వే నెం. 131 ఎ/ఎ, 131-ఎ/బి, 130/సి, 132/7 వద్ద గల మెస్సర్స్ కస్తూరి కాటన్ జిన్నింగ్ & ప్రెస్సింగ్ మిల్స్ ప్రైవేట్ లిమిటెడ్ యూనిట్‌కి చెందిన ప్లాంట్ మరియు మెషినరీ.

రిజర్వు ధర : రూ. 83,42,000/-	ధరావత్తు : రూ. 8,34,200/-	బిడ్ పెంపుదల మొత్తం : రూ. 84,000/-

ఆస్తి నెం. 3 : శ్రీమతి తుబాటి కస్తూరి, మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ తుబాటి రామారావు గారి తల్లి పేరిట గుంటూరు జిల్లా, నాదెండ్ల మండలం, గణపవరం గ్రామం, హైస్కూల్ రోడ్డు, వెటర్నరీ హాస్పిటల్ దగ్గర, గణపవరం గ్రామం, డి.నెం. 182 వద్ద 14.50 సెంట్లు లేదా 701.80 చ॥గ॥ల విస్తీర్ణంలోని నివాస స్థలము అందలి ఆర్‌సిసి రూఫ్ పాత బిల్డింగ్ (ఆమోదించబడిన ప్రణాళిక లేకుండా నిర్మించబడినది, కాబట్టి వాల్యుయేషన్ ప్రయోజనం కోసం సైటు విలువ మాత్రమే పరిగణించబడుతుంది) (రిజిస్టర్డ్ సేల్ డీడ్ నెం. 4401/1974, తేది : 29-08-1974) హద్దులు : తూర్పు : బజారు - 64 1/2 లింకులు, పడమర : నర్సారు డొంక - 66 1/2 లింకులు, ఉత్తరం : చెట్టి నాగేశ్వరరావు మరియు ఇతరుల ఆస్తి - 226 లింకులు, దక్షిణం : విప్పల సూర్యనారాయణ గారికి చెందిన ఆస్తి - 224 లింకులు.

రిజర్వు ధర : రూ. 60,94,000/-	ధరావత్తు : రూ. 6,09,400/-	బిడ్ పెంపుదల మొత్తం : రూ. 61,000/-

ఆస్తి నెం. 4 : శ్రీమతి ముప్పాళ్ళ పద్మావతి ఉరఫ్ చిన్నమ్మాయి, భర్త : కృష్ణారావు గారి పేరిట గుంటూరుజిల్లా, నాదెండ్ల మండలం, గణపవరం గ్రామం, హైస్కూల్ రోడ్డు, సర్వే నెం. 217, డాబి డోర్ నెం. 5-9 వద్ద 278 చ॥గ॥ల విస్తీర్ణంలోని స్థలము అందలి గ్రౌండ్ / ఫస్ట్ ఫ్లోర్ (ప్లింత్ ఏరియా 1390 చ॥అ॥ (ప్రతి ఒక్క ఫ్లోర్) నివాస భవనముతో సహా. గిఫ్ట్ డీడ్ నెం. 8667/2009, తేది : 24-12-2009 మరియు సేల్ డీడ్ నెం. 3457/2000, తేది : 04-10-2000) హద్దులు : తూర్పు : హైస్కూల్ రోడ్డు - 50 లింకులు, పడమర : గల్లి బజారు - 46 లింకులు, ఉత్తరం : తుబాటి శివరామకృష్ణ గారి ఆస్తి - 125 లింకులు, దక్షిణం : నాళేటి సింగయ్య గారి ఆస్తి - 145 లింకులు.

రిజర్వు ధర : రూ. 55,97,000/-	ధరావత్తు : రూ. 5,59,700/-	బిడ్ పెంపుదల మొత్తం : రూ. 56,000/-

4) ఋణగ్రహీతలు / కో ఆబ్లిగెంట్స్ / తనఖాదారులు / హామీదారులు : 1) మెస్సర్స్ వంశధార జిన్నింగ్ & ప్రెస్సింగ్ ఇండస్ట్రీస్, సర్వే నెం. 665/1బి, 668/1, అద్దంకి - నార్కెట్‌పల్లి ఇంటర్ స్టేట్ హైవే ప్రక్కన, కామేపల్లి (గ్రా), పిడుగురాళ్ళ (మం), గుంటూరు జిల్లా, ఏపి. 2) శ్రీ శొంఠినేని వెంకటేశ్వరరావు (హామీదారు) తండ్రి : పేరయ్య, డి.నెం. 7-213/ఎ, పిడుగురాళ్ళ, గుంటూరు జిల్లా, ఏపి. 3) శ్రీ చింతలపూడి పూర్ణచంద్రరావు (పార్టనర్ / హామీదారు), తండ్రి : పేరయ్య, డి.నెం. 7-294, పిడుగురాళ్ళ, గుంటూరు జిల్లా, ఏపి. 4) శ్రీ శొంఠినేని నవీన్ చౌదరి (పార్టనర్) తండ్రి : వెంకటేశ్వరరావు, డి.నెం. 7-213/ఎ, పిడుగురాళ్ళ, గుంటూరు జిల్లా, ఏపి. 5) శ్రీమతి శొంఠినేని లక్ష్మి (పార్టనర్ / హామీదారు) భర్త : వెంకటేశ్వరరావు, డి.నెం. 7-213/ఎ, పిడుగురాళ్ళ, గుంటూరు జిల్లా,ఏపి. 6) శ్రీమతి గుదె రాజేశ్వరి (పార్టనర్), భర్త : సాంబశివరావు, డి.నెం. 7-294, పిడుగురాళ్ళ, గుంటూరు జిల్లా, ఏపి. 7) శ్రీమతి యార్లగడ్డ శ్రీదేవి (పార్టనర్ / హామీదారు), భర్త : యార్లగడ్డ అనిల్‌కుమార్, డి.నెం. 7-294, పిడుగురాళ్ళ, గుంటూరు జిల్లా, ఏపి. 8) శ్రీ రవి జితేంద్రదత్తు (పార్టనర్ / హామీదారు) తండ్రి : రవి భగత్ దత్తు, డి.నెం. 11-3-53, కైలాష్ భవన్ రోడ్డు, చెంచుపేట, తెనాలి, గుంటూరు జిల్లా, ఏపి. 9) శ్రీ రవి భగత్ దత్తు, తండ్రి : ఆర్. హైమారావు, డి.నెం. 11-3-53, కైలాష్ భవన్ రోడ్డు, చెంచుపేట, తెనాలి, గుంటూరు జిల్లా, ఏపి. 10) శ్రీ యార్లగడ్డ అనిల్‌కుమార్, తండ్రి : దశరథరామయ్య, డి.నెం. 7-294, పిడుగురాళ్ళ, గుంటూరు జిల్లా, ఏపి. 11) శ్రీమతి చింతలపూడి మంగమ్మ, భర్త : పూర్ణచంద్రరావు, డి.నెం. 7-294, పిడుగురాళ్ళ, గుంటూరు జిల్లా, ఏపి. 12) మెస్సర్స్ వంశధార రైస్ ఇండస్ట్రీస్, సర్వే నెం. 788/1, 817/1, 812-2, 816/1, జానపాడు (గ్రా), పిడుగురాళ్ళ (మం), గుంటూరు జిల్లా, ఏపి. 13) మెస్సర్స్ వంశధార కాటన్ ఇండస్ట్రీస్, ప్రాతినిధ్యం వహిస్తున్న మేనేజింగ్ పార్టనర్ : శ్రీ సొంఠినేని వెంకటేశ్వరరావు, సర్వే నెం. 787, బిఎస్ఎన్ఎల్ మైక్రోవేవ్ సిస్టమ్స్ ఎదురుగా, పిడుగురాళ్ళ, కారంపూడి రోడ్డు, జానపాడు (గ్రా), పిడుగురాళ్ళ (మం), గుంటూరు జిల్లా, ఏపి.

బకాయి మొత్తం : ది. 07-04-2021 నాటికి వంశధార జిన్నింగ్ & ప్రెస్సింగ్ కి చెందిన బకాయి రూ. 17,38,51,000/- (అక్షరాలా పదిహేడు కోట్ల ముప్పై ఎనిమిది లక్షల యాభై ఒక్క వేలు మాత్రమే) ఒప్పందం చేసుకున్న రేటు ప్రకారం తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులు. + **ది. 02-09-2020 నాటికి వంశధార రైస్ ఇండస్ట్రీస్ కి చెందిన బకాయి రూ. 6,15,23,000/-** (అక్షరాలా ఆరు కోట్ల పదిహేను లక్షల ఇరవై మూడు వేల రూపాయలు మాత్రమే) ఒప్పందం చేసుకున్న రేటు ప్రకారం తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులు.

ఆస్తి వివరములు : ఆస్తి నెం. 2 : ఐటమ్ నెం. 1 : ఏపి., గుంటూరు జిల్లా, పిడుగురాళ్ళ మండలం, కామేపల్లి గ్రామం & పంచాయితీ, నేషనల్ హైవే రోడ్డు, సబ్ డివిజన్ డి.నెం. 665/1బి, డి.నెం. 665/1, & 668 వద్ద ఎకరా 2.85 సెంట్లు విస్తీర్ణంలోని రూరల్ ఇండస్ట్రియల్ భూమి మరియు బిల్డింగ్. హద్దులు : తూర్పు : మెస్సర్స్ వంశధార జిన్నింగ్ & ప్రెస్సింగ్ ఇండస్ట్రీస్, అనగా ఐటమ్ నెం. 2 స్థలము. దక్షిణం : పూసల రామయ్య గారి భూమి, పడమర : యర్రం సుబ్బారావు గారి భూమి, ఉత్తరం : ఎన్.ఎస్.పి. కెనాల్.

ఐటమ్ నెం. 2 : గుంటూరు జిల్లా, నర్సరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, పిడుగురాళ్ళ ఎస్.ఆర్.ఓ. మరియు మండలం, కామేపల్లి గ్రామ పంచాయితీ లిమిట్స్, డి.నెం. 668, కామేపల్లి రెవిన్యూ గ్రామం వద్ద ఎకరా 0.004 సెంట్లు విస్తీర్ణంలోని ఖాళీ స్థలము మెస్సర్స్ వంశధార జిన్నింగ్ & ప్రెస్సింగ్ ఇండస్ట్రీస్‌కి చెందినది. హద్దులు : తూర్పు : బైపాస్ రోడ్డు, దక్షిణం : బాసి వీరులమ్మ గారి భూమి, పడమర : మెస్సర్స్ వంశధార జిన్నింగ్ & ప్రెస్సింగ్ ఇండస్ట్రీస్‌కి చెందిన స్థలము అనగా ఐటమ్ నెం. 1, ఉత్తరం : ఎన్.ఎస్.పి కెనాల్

రిజర్వు ధర : రూ. 5,97,32,000/-	ధరావత్తు : రూ. 59,73,200/-	బిడ్ పెంపుదల మొత్తం : రూ. 1,00,000/-

ఆస్తి నెం. 3 : ఏపి., గుంటూరు జిల్లా, పిడుగురాళ్ళ మండలం, కామేపల్లి గ్రామం & పంచాయితీ, నేషనల్ హైవే రోడ్డు, సబ్ డివిజన్ డి.నెం. 665/1బి, డి.నెం. 665/1 & 668 వద్ద రూరల్ ఇండస్ట్రియల్ భూమి & బిల్డింగ్ మరియు ప్లాంట్ & మెషినరీ (వంశధార జిన్నింగ్ & ప్రెస్సింగ్ ఇండస్ట్రీస్‌కి చెందినది)

రిజర్వు ధర : రూ. 80,58,000/-	ధరావత్తు : రూ. 8,05,800/-	బిడ్ పెంపుదల మొత్తం : రూ. 81,000/-

ఆస్తి నెం. 6 : షెడ్యూల్-ఎ : గుంటూరు జిల్లా, నర్సరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, పిడుగురాళ్ళ ఎస్ఆర్ఓ, పిడుగురాళ్ళ మండలం, పిడుగురాళ్ళ మున్సిపాలిటీ, డి.నెం. 520/బి వద్ద 7వ బ్లాక్ నివాస ప్రాంతానికి చెందిన 633.11 చ॥గ॥ల ఆస్తి. హద్దులు : తూర్పు : శొంఠినేని నవీన్ చౌదరి గారి ఆస్తి - 84.6 అ॥, దక్షిణం : జయలక్ష్మి పిక్చర్ ప్యాలెస్ - 67 అ॥, పడమర : లంకపల్లి జ్యోతి ఇల్లు - 84 అ॥ 5 అంగుళాలు, ఉత్తరం : బజారు - 68 అ॥.

షెడ్యూల్ - బి : గుంటూరు జిల్లా, పిడుగురాళ్ళ మండలం, పిడుగురాళ్ళ మున్సిపాలిటీ, డోర్ నెం. 7-215/5, డి.నెం. 520/బి1 వద్ద పైన తెలిపిన షెడ్యూల్-ఎ ఆస్తి నందు అవిభక్త మరియు పేర్కొనబడని వాటా 31.65 చ॥గ॥లు విస్తీర్ణంలోని స్థలంతో పాటు మొత్తం ఆస్తిలోని నిర్మించిన "నాని ప్యారడైజ్" అపార్ట్‌మెంట్ నందు 4వ అంతస్తులో 1143 చ॥అ॥ల ప్లింత్ మరియు కామన్ ఏరియాతో ఫ్లాట్ నెం. 401కి చెందిన నివాస ఫ్లాట్ శ్రీ శొంఠినేని నవీన్ చౌదరి మరియు యార్లగడ్డ నవీన్‌కుమార్ గార్లకు చెందినది. హద్దులు : తూర్పు : శూన్యాకాశము, దక్షిణం : కారిడార్ & ఫ్లాట్ నెం. 402, పడమర : కారిడార్ & ఫ్లాట్ నెం. 404, ఉత్తరం : శూన్యాకాశము.

రిజర్వు ధర : రూ. 25,41,000/-	ధరావత్తు : రూ. 2,54,100/-	బిడ్ పెంపుదల మొత్తం : రూ. 26,000/-

ఆస్తి నెం. 7 : షెడ్యూల్-ఎ : గుంటూరు జిల్లా, నర్సరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, పిడుగురాళ్ళ ఎస్ఆర్ఓ, పిడుగురాళ్ళ మండలం, పిడుగురాళ్ళ మున్సిపాలిటీ, డి.నెం. 520/బి వద్ద 7వ బ్లాక్ నివాస ప్రాంతానికి చెందిన 633.11 చ॥గ॥ల ఆస్తి. హద్దులు : తూర్పు : శొంఠినేని నవీన్ చౌదరి గారి ఆస్తి - 84.5 అ॥, దక్షిణం : జయలక్ష్మి పిక్చర్ ప్యాలెస్ - 67 అ॥, పడమర : లంకపల్లి జ్యోతి ఇల్లు - 84 అ॥ 5 అంగుళాలు, ఉత్తరం : బజారు - 68 అ॥. షెడ్యూల్ - బి : గుంటూరు జిల్లా, పిడుగురాళ్ళ మండలం, పిడుగురాళ్ళ మున్సిపాలిటీ, డోర్ నెం. 7-215/5, డి.నెం. 520/బి1 వద్ద పైన తెలిపిన షెడ్యూల్-ఎ ఆస్తి నందు అవిభక్త మరియు పేర్కొనబడని వాటా 31.65 చ॥గ॥లు విస్తీర్ణంలోని స్థలంతో పాటు మొత్తం ఆస్తిలోని నిర్మించిన "నాని ప్యారడైజ్" అపార్ట్‌మెంట్ నందు 4వ అంతస్తులో 1143 చ॥అ॥ల ప్లింత్ మరియు కామన్ ఏరియాతో ఫ్లాట్ నెం. 402కి చెందిన నివాస ఫ్లాట్ శ్రీ శొంఠినేని నవీన్ చౌదరి మరియు యార్లగడ్డ నవీన్‌కుమార్ గార్లకు చెందినది. హద్దులు : తూర్పు : శూన్యాకాశము, దక్షిణం : శూన్యాకాశము, పడమర : కారిడార్ & ఫ్లాట్ నెం. 403, ఉత్తరం : కారిడార్ & ఫ్లాట్ నెం. 401.

రిజర్వు ధర : రూ. 25,48,000/-	ధరావత్తు : రూ. 2,54,800/-	బిడ్ పెంపుదల మొత్తం : రూ. 26,000/-

ఆస్తి నెం. 8 : షెడ్యూల్-ఎ : గుంటూరు జిల్లా, నర్సరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, పిడుగురాళ్ళ ఎస్ఆర్ఓ, పిడుగురాళ్ళ మండలం, పిడుగురాళ్ళ మున్సిపాలిటీ, డి.నెం. 520/బి వద్ద 7వ బ్లాక్ నివాస ప్రాంతానికి చెందిన 633.11 చ॥గ॥ల ఆస్తి. హద్దులు : తూర్పు : శొంఠినేని నవీన్ చౌదరి గారి ఆస్తి - 84.5 అ॥, దక్షిణం : జయలక్ష్మి పిక్చర్ ప్యాలెస్ - 67 అ॥, పడమర : లంకపల్లి జ్యోతి ఇల్లు - 84 అ॥ 5 అంగుళాలు, ఉత్తరం : బజారు - 68 అ॥. షెడ్యూల్ - బి : గుంటూరు జిల్లా, పిడుగురాళ్ళ మండలం, పిడుగురాళ్ళ మున్సిపాలిటీ, డోర్ నెం. 7-215/5, డి.నెం. 520/బి1 వద్ద పైన తెలిపిన షెడ్యూల్-ఎ ఆస్తి నందు అవిభక్త మరియు పేర్కొనబడని వాటా 31.65 చ॥గ॥లు విస్తీర్ణంలోని స్థలంతో పాటు మొత్తం ఆస్తిలోని నిర్మించిన "నాని ప్యారడైజ్" అపార్ట్‌మెంట్ నందు 4వ అంతస్తులో 1143 చ॥అ॥ల ప్లింత్ మరియు కామన్ ఏరియాతో ఫ్లాట్ నెం. 403కి చెందిన నివాస ఫ్లాట్ శ్రీ శొంఠినేని నవీన్ చౌదరి మరియు యార్లగడ్డ నవీన్‌కుమార్ గార్లకు చెందినది. హద్దులు : తూర్పు : కారిడార్ & ఫ్లాట్ నెం. 402, దక్షిణం : శూన్యాకాశము, పడమర : శూన్యాకాశము, ఉత్తరం : కారిడార్ & ఫ్లాట్ నెం. 404.

రిజర్వు ధర : రూ. 25,41,000/-	ధరావత్తు : రూ. 2,54,100/-	బిడ్ పెంపుదల మొత్తం : రూ. 26,000/-

ఆస్తి నెం. 9 : షెడ్యూల్-ఎ : గుంటూరు జిల్లా, నర్సరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, పిడుగురాళ్ళ ఎస్ఆర్ఓ, పిడుగురాళ్ళ మండలం, పిడుగురాళ్ళ మున్సిపాలిటీ, డి.నెం. 520/బి వద్ద 7వ బ్లాక్ నివాస ప్రాంతానికి చెందిన 633.11 చ॥గ॥ల ఆస్తి. హద్దులు : తూర్పు : శొంఠినేని నవీన్ చౌదరి గారి ఆస్తి - 84.6 అ॥, దక్షిణం : జయలక్ష్మి పిక్చర్ ప్యాలెస్ - 67 అ॥, పడమర : లంకపల్లి జ్యోతి ఇల్లు - 84 అ॥ 5 అంగుళాలు, ఉత్తరం : బజారు - 68 అ॥. షెడ్యూల్ - బి : గుంటూరు జిల్లా, పిడుగురాళ్ళ మండలం, పిడుగురాళ్ళ మున్సిపాలిటీ, డోర్ నెం. 7-215/5, డి.నెం. 520/బి1 వద్ద పైన తెలిపిన షెడ్యూల్-ఎ ఆస్తి నందు అవిభక్త మరియు పేర్కొనబడని వాటా 31.66 చ॥గ॥లు విస్తీర్ణంలోని స్థలంతో పాటు మొత్తం ఆస్తిలోని నిర్మించిన "నాని ప్యారడైజ్" అపార్ట్‌మెంట్ నందు 4వ అంతస్తులో 1143 చ॥అ॥ల ప్లింత్ మరియు కామన్ ఏరియాతో ఫ్లాట్ నెం. 404కి చెందిన నివాస ఫ్లాట్ శ్రీ శొంఠినేని నవీన్ చౌదరి మరియు యార్లగడ్డ నవీన్‌కుమార్ గార్లకు చెందినది. హద్దులు : తూర్పు : కారిడార్ & ఫ్లాట్ నెం. 401, దక్షిణం : కారిడార్ & ఫ్లాట్ నెం. 403, పడమర : శూన్యాకాశము, ఉత్తరం : శూన్యాకాశము.

రిజర్వు ధర : రూ. 25,48,000/-	ధరావత్తు : రూ. 2,54,800/-	బిడ్ పెంపుదల మొత్తం : రూ. 26,000/-

ఆస్తి నెం. 16 : షెడ్యూల్-ఎ : శ్రీ శొంఠినేని వెంకటేశ్వరరావు & చింతలపూడి పూర్ణచంద్రరావు గారి పేరిట ఏపి, గుంటూరు జిల్లా, పిడుగురాళ్ళ, శ్రీ గంగా మహల్ థియేటర్, డోర్ నెం. 7-301, డి.నెం. 416/ఎ వద్ద 2072.83 చ॥గ॥ల విస్తీర్ణంలోని సెమీ అర్బన్ కమర్షియల్ భూమి మరియు బిల్డింగ్. హద్దులు : తూర్పు : బెల్లంకొండ రమణమ్మ మరియు ఇతరులకు చెందిన ఆస్తి - 100 అ॥, దక్షిణం : 25 లింకుల వెడల్పు రోడ్డు - 118.8 అ॥, పడమర : ఇర్రి కృష్ణమూర్తి మరియు ఇతరులకు చెందిన ఇల్లు - 158 అ॥, ఉత్తరం : మున్సిపల్ బజారు - 116 అ॥. కో-ఆర్డినేట్స్ : 16.480281, 79.892440. డాక్యుమెంట్ నెం. 3084/2012, తేది : 25-04-2012

రిజర్వు ధర : రూ. 6,35,52,000/-	ధరావత్తు : రూ. 63,55,200/-	బిడ్ పెంపుదల మొత్తం : రూ. 1,00,000/-

ఆస్తి నెం. 17 : గుంటూరు - 522413, పిడుగురాళ్ళ, జానపాడు రోడ్డు, డి.నెం. 788/1, 817/1, 2-2, 816/1 (రైస్‌మిల్ బిల్డింగ్) వద్ద మొత్తం 3.91 1/4 సెంట్లు విస్తీర్ణంలోని ఇండస్ట్రియల్ భూమి మరియు బిల్డింగ్. అందలి శ్రీ ఎస్. వెంకటేశ్వరరావు & శ్రీ సి.హెచ్. పూర్ణచంద్రరావు గార్ల పేరిట ఎకరా 2.54 1/4 సెంట్లు మరియు మెస్సర్స్ వంశధార రైస్ ఇండస్ట్రీస్ కి చెందిన ఎకరా 1.37 సెంట్లు విస్తీర్ణంలోని భూమి. ఎకరా 2.54 1/4 సెంట్లకి హద్దులు : తూర్పు : సాతులూరి సుదర్శన్ గారి భూమి, దక్షిణం : ఎన్.ఎస్.పి. కెనాల్, పడమర : శొంఠినేని వెంకటేశ్వరరావు గారికి చెందిన భూమి, ఉత్తరం : డొంక. ఎకరా 1.37 సెంట్లకి హద్దులు : తూర్పు : షేక్ బిల్లా పెదమస్తాన్, సాతులూరి సుదర్శన్ గారి భూమి, దక్షిణం : ఎన్.ఎస్.పి. కెనాల్, పడమర : శొంఠినేని వెంకటేశ్వరరావు గారి భూమి, ఉత్తరం : డొంక.

రిజర్వు ధర : రూ. 2,49,86,000/-	ధరావత్తు : రూ. 24,98,600/-	బిడ్ పెంపుదల మొత్తం : రూ. 1,00,000/-

ఆస్తి నెం. 18 : పిడుగురాళ్ళ - 522413, జయలక్ష్మి థియేటర్ వెనుక, రెవిన్యూ వార్డు నెం. 7, పాత అసెస్‌మెంట్ నెం. 3318, ప్రజెంట్ అసెస్‌మెంట్ నెం. 1132001847, డి.నెం. 7-213/ఎ, డి.నెం. 416/ఎ వద్ద 275.30 చ॥గ॥ల విస్తీర్ణంలోని సెమీ అర్బన్ రెసిడెన్షియల్ భూమి మరియు బిల్డింగ్. హద్దులు : తూర్పు : ఆదుశా ఉమామహేశ్వరరావు గారి ఆస్తి, దక్షిణం : వి. గురువులు & సి.హెచ్. మల్లేశ్వరి గార్ల ఆస్తి, పడమర : వి వెంకట సుబ్బారావు గారి ఆస్తి, ఉత్తరం : బజారు, కో-ఆర్డినేట్స్ : 16.480751, 79.891842. డాక్యుమెంట్ నెం. 4536/1998, తేది : 07-11-1998, పిడుగురాళ్ళ ఎస్.ఆర్.ఓ.

రిజర్వు ధర : రూ. 80,75,000/-	ధరావత్తు : రూ. 8,07,500/-	బిడ్ పెంపుదల మొత్తం : రూ. 81,000/-

ఆస్తి నెం. 19 : సిహెచ్. పూర్ణచంద్రరావు, సిహెచ్ మంగమ్మ, వై. శ్రీదేవి, జి. రాజేశ్వరి గార్ల పేరిట గుంటూరు - 522413, పిడుగురాళ్ళ, గ్యాస్ ఆఫీస్ రోడ్డు, డి.నెం. 7-294 వద్ద 428.74 చ॥గ॥లు (వాల్యుయేషన్ కొరకు 375.41 చ॥గ॥లు మాత్రమే పరిగణలోకి తీసుకోబడును) విస్తీర్ణంలోని స్థలము అందలి నివాస ఇల్లు అందలి (గ్రౌండ్ ఫ్లోర్ & ఫస్ట్ ఫ్లోర్), హద్దులు : తూర్పు : 7 లింకుల వెడల్పు బజారు, దక్షిణం : రోడ్డు, పడమర : రావిపాటి వెంకటేశ్వర్లు గారి ఆస్తి, ఉత్తరం : కోట్ల పద్మావతి గారి ఆస్తి. కో-ఆర్డినేట్స్ : 16.480523, 79.893472, డాక్యుమెంట్ నెం. 1317/2007, తేది : 03-04-2007, పిడుగురాళ్ళ ఎస్.ఆర్.ఓ.

రిజర్వు ధర : రూ. 1,37,37,000/-	ధరావత్తు : రూ. 13,73,700/-	బిడ్ పెంపుదల మొత్తం : రూ. 1,00,000/-

ఆస్తి నెం. 20 : గుంటూరు - 522413 (రైస్‌మిల్), పిడుగురాళ్ళ, జానపాడు రోడ్డు, డి.నెం. 788/1, 817/1, 2-2, 816/1 వద్ద రూరల్ ఇండస్ట్రియల్ ల్యాండ్ & బిల్డింగ్ (వంశధార రైస్ ఇండస్ట్రీస్‌కి చెందినది) దానికి చెందిన ప్లాంట్ మరియు మెషినరీ.

రిజర్వు ధర : రూ. 54,00,000/-	ధరావత్తు : రూ. 5,40,000/-	బిడ్ పెంపుదల మొత్తం : రూ. 54,000/-

వేలం అమ్మకం యొక్క వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కోసం https://www.ebkray.in మరియు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వెబ్ సైట్ : www.unionbankofindia.co.in నందు చూడగలరు. అధీకృత అధికారి / చీఫ్ మేనేజర్ గారికి తెలిసిన సమాచారము ప్రకారం స్థిరాస్తిపై ఎటువంటి ఎన్‌కంబ్రెన్స్ లేదు, ఆసక్తిగల బిడ్డర్లు ఆస్తి పరిశీలన కోసం Mail ID: arb.vijayawada@unionbankofindia.bank లో సంప్రదించవచ్చు.

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూలు 8(6)/ రూలు 9(1) అనుసరించి చట్టబద్ధమైన 15 రోజుల అమ్మకం నోటీసు

చెల్లించవలసిన బకాయిలను పూర్తిగా చెల్లించు సందర్భంలో పైన తెలిపిన తేదీన ఈ-వేలం అమ్మకం నిర్వహణ గురించి సదరు ఋణం తీసుకున్న ఋణగ్రహీత / హామీదారులకు వారికి సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని చట్టం 8(6) / రూలు 9(1) క్రింద దీనిని నోటీసుగా పరిగణించవలెను.

తేది : 09-08-2024
ప్రదేశం : విజయవాడ

అధీకృత అధికారి,
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అసెట్ రికవరీ బ్రాంచి, విజయవాడ